# శ్రీ ఆగస్త్య మహాశివ నాడి జ్యోతిష్య నిలయం

**కె. బాలుస్వామి**
నాడీ జ్యోతిష్యులు
సెల్ : 9490305577, 9000570275

D.No. 58 - 1- 422 / 1,
Opp. Margadarsi Chit Fund ,
Santhinagar, N.A.D.Kotha Road ,
Visakhapatnam - 530 009 .

ఒక బొటనవ్రేలి ముద్ర సహాయంతో మీ పూర్వజన్మ దగ్గర నుండి ప్రస్తుత జన్మ అంతం వరకు మీ జీవిత రహస్యాన్ని చెప్పేదే ఈ నాడీ జ్యోతిష్యం. ఈ జ్యోతిష్యం తాళపత్ర గ్రంథంలో రచించి ఉండటం ఒక విశేషం. మీ బొటన వేలిముద్ర సహాయంతో (స్త్రీలకు ఎడమ, పురుషులకు కుడి) మీకు సంబంధించిన నాడిని వెలికి తీసి మీ జీవిత చరిత్రను చదవడం జరుగుతుంది.

**ఈ నాడిలో ముఖ్యంగా 12 కాండాలు ఉంటాయి అందులో**

| | |
|---|---|
| మొదటి కాండం | : మీ పేరు, తల్లిదండ్రులు పేరు, భార్య లేక భర్త పేరు, ఇప్పటి ప్రస్తుత పరిస్థితి, ఉద్యోగ వివరాలు, అన్నదమ్ముల సంఖ్య, అక్క చెల్లెళ్ళ సంఖ్య మరియు పిల్లల వివరాలు |
| రెండవ కాండం | : డబ్బు, చదువు, కళ్ళు, కుటుంబం, విద్యా మరియు మాటలు |
| మూడవ కాండం | : అన్నదమ్ముల సంఖ్య, అక్క చెల్లెళ్ళ సంఖ్య వారి భవిష్యత్తు, ఐకమత్యం, డబ్బు సహాయం, ఆస్తి, వ్యాపార భవిష్యత్తులో అందరూ కలిసి ఉంటారా లేక విడిపోతారా |
| నాల్గవ కాండం | : తల్లి వివరాలు, ఇల్లు, వాహనము, స్థలము వివరాలు, ఇల్లు కట్టే ప్రాప్తం, స్థల ప్రాప్తం, వాహన ప్రాప్తం ఉన్నాయా అనేది ఇందులో తెలుస్తుంది. జీవితంలో సంతోషంగా ఉంటారు లేదా అనేది కూడా తెలుస్తుంది. |
| ఐదవ కాండం | : పిల్లలు, భవిష్యత్తులో పిల్లలు పుట్టడం, పిల్లలు కలుగునందుకు కారణాలు, కలగడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, పిల్లలు భవిష్యత్తు, ఎంతమంది పిల్లలు పుడతారు. అసలు పుడతారా లేదా అనే వివరాలు ఉంటాయి. |
| ఆరవ కాండం | : జబ్బు, కోర్టు కేసులు, విరోధాలు, వీటిని నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు |
| ఏడవ కాండం | : వివాహము, పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు భవిష్యత్తులో వివాహానంతరం వారితో కలిసి నడవబోయే జీవితం వంటి వివరాలు ఉంటాయి |
| ఎనిమిదవ కాండం | : జీవితకాలం ప్రమాదాలు, మరణించే స్థలం, వయస్సు, సమయం మరణించు రోజు లగ్న ముహూర్తం |
| తొమ్మిదవ కాండం | : తండ్రి, తండ్రి భవిష్యత్తు, అదృష్టం, గుడి దర్శనము, గుడి నిర్మాణ ప్రాప్తం, గురుజీ ఉపదేశం |
| పదవ కాండం | : ఉద్యోగం, వ్యాపార భవిష్యత్తు, స్థల మార్పిడి, ఉద్యోగంలో, వ్యాపారంలో మంచి చెడులు, |
| పదకొండవ కాండం | : ధనలాభం, రెండవ వివాహం, దాని వలన లాభం. |
| పన్నెండవ కాండం | : డబ్బు ఖర్చు, విదేశీ పర్యటన, మరో జన్మ, నిద్రభాగ్యం, మోక్షం ఉన్నదా! |

---

| | |
|---|---|
| శాంతి కాండం | : పూర్వ జన్మలో మనం చేసిన పాపాలకు పరిహారం సూచించేదే ఈ శాంతి కాండం. |
| దీక్ష కాండం | : అంటే మంత్ర జపం, రక్ష కట్టుకోవడం, శత్రువుల నుండి, బాధల నుండి రక్షణ కలగడానికి ఈ కాండం ఉపయోగపడుతుంది. |
| ఔషధ కాండం | : అంటే ఎటువంటి జబ్బునయినా దీర్ఘకాల రోగాలకు, ఎంతకీ నయంకాని రోగాలకు ఔషధాన్ని తెలుపుతారు. |
| దశభుక్తి కాండం | : ఇప్పుడు నడుస్తున్న దశ గురించి ఫలితాలు తెలుపుతారు. |
| సూచన | : 1. రెండు నుండి పన్నెండు కాండములు నాడి చూసిన రోజు నుండి పూర్తి జీవిత కాలము వరకు భవిష్యత్తును తెలుపును.<br>2. శివనాడీ తుల్లియం, శివనాడీ సూక్ష్మం కూడా అందుబాటులో ఉన్నవి. రేట్లు వివరములు అడిగి తెలుసుకొనవలెను. రాజకీయ సాఫల్యత, రాజకీయ పొత్తులు మొదలగు వానికి ప్రత్యేక కాండం కలదు. ఇదికాక జ్ఞాన కాండం, ప్రశ్న కాండం, దశాభుక్తి శాంతి కాండం కూడా కలవు. |

## సోమవారము శెలవు

పైన ఉదహరించిన విధంగా మీ భవిష్యత్తు తెలుసుకొనదలచుకుంటే ముందుగా ఉత్తరం వ్రాసి అనుమతి తీసుకొని రావలెను. అలాగే రోజుకు యిద్దరికన్నా ఎక్కువ మందికి నాడిని చెప్పడం వీలుపడదు.

## ముందుమాట

భారతదేశ ప్రజలలో సూర్యవంశపు రాజైన హరిశ్చంద్ర మహారాజును గురించి తెలియనివారు ఉండరు. ఆడిన మాట తప్పనివాడగు హరిశ్చంద్ర మహారాజును పరీక్షింపదలచి ఋషులు ఆయనను అనేక కష్టములకు గురి చేసినప్పటికి హరిశ్చంద్ర మహారాజు ఆ కష్టములను అనుభవించి తన నిశ్చయమునకు కట్టుబడి వుండి ఋషుల యొక్క అనుగ్రహమునకు పాత్రుడయ్యెను. వారి వలన కష్టాలపాలైన హరిశ్చంద్ర మహారాజును వరములు ప్రసాదించెదము కోరుకొమ్మనగా వ్యక్తిగతముగా తనకు ధనధాన్యములు, సుఖ సంతోషములు అవసరం లేదని, ఎంతటి కష్టమునైనను అధిగమించి, రాబోవు తరములలోని సామాన్య మానవులు సుఖసంతోషములతో జీవించుటకు తగిన మార్గమును ఉపదేశించవలసినదిగా కోరెను. హరిశ్చంద్ర మహారాజు యొక్క కోరికకు ఋషులు సంతోషించి రాబోవు తరములలోని మానవుల ఉపయోగార్థము విజ్ఞానము, ఆయుర్వేద వైద్యం, నాడీశాస్త్రం అను మూడు గ్రంథములను రచించిరి.

## నాడి గ్రంథము ప్రస్తుత చరిత్ర

ఋషులు నాడీ గ్రంథములను సంస్కృతభాషలో రచించిరి. వాటిని ఛత్రపతి శివాజీ వంశస్థులలో మూడవ తరమువాడైన తంజావూరు మహారాజును శ్రీశరభోజి మహారాజు సంస్కృతము నుండి తమిళ భాషలోనికి అనువాదము చేయించెను. భారతదేశమునకు బ్రిటీషువారు పరిపాలించు కాలములో ఋషులచే రచించబడిన వైద్య, ఆయుర్వేద వైద్యము, నాడీ గ్రంథములను స్వాధీనము చేసుకొని వైద్య గ్రంథములను వారి దేశమునకు తీసుకొని వెళ్లిరి. ఆయుర్వేద వైద్యము, నాడీ గ్రంథములను ఇక్కడనే వేలములో విక్రయించిరి. కొంతమంది పండితులు ఆనాటి వేలములో కొన్ని నాడీ గ్రంథములను పొందియున్నారు. అవి ప్రస్తుతము నాడీ జ్యోతిష్య కేంద్రములలో ఉపయోగించబడుచున్నవి. ఇవిగాక మిగిలినవి తంజావూరులోని సరస్వతీ మహల్ (లైబ్రరీ)లో ఇప్పటికినీ వున్నవి. తాళపత్రములు శిథిలమవుటకు అవకాశాలు ఉన్నందున తమిళనాడు ప్రభుత్వమువారు ప్రస్తుతము వారి వద్ద లభ్యంగా ఉన్న నాడీ తాళపత్రములను పుస్తక రూపంలో ముద్రించుచున్నారు.

## నాడీ అంటే ఏమిటి?

అగస్త్యుడు, కౌశికుడు, విశిష్ఠుడు మొ॥గు మహర్షులు తమ దివ్యదృష్టితో మానవుల భవిష్యత్తుకు సంబంధించిన విషయములను గ్రహించి వాటిని తాళపత్ర గ్రంథములలో పొందుపరచిరి. అవియే నాడీ గ్రంథములు, ఋషులు తమ దివ్యదృష్టి ద్వారా భవిష్యత్ కాలంలో ఎవరైతే ఈ నాడీ గ్రంథమును తెలుసుకొను అదృష్టము కలదో అట్టివారి యొక్క జాతక విషయము మాత్రమే నాడీ గ్రంథములలో పొందుపరచినారు. అనగా నాడీ గ్రంథములలో అందరియొక్క జాతక విషయములు లభ్యము కావు.

## చదివే విధానము

వేలిముద్రల ఆధారముగా తాళపత్రము చదువబడుతుంది. వేలిముద్రలలో 108 రకాలున్నవి. ఒక్కొక్క రకానికి ఒక్కొక్క పేరు వున్నది. ఉదాహరణకు : శంఖురేక, కోణరేఖ, మేరురేఖ, చక్రరేఖ మొదలగునవి. వేలిముద్రను బట్టి తాళపత్ర గ్రంథములు కట్టలు కట్టబడి వున్నవి. వచ్చిన వ్యక్తి యొక్క వేలిముద్రను బట్టి అందుకు సంబంధించిన తాళపత్ర గ్రంథమును చదివి వినిపించబడును. ఆ చదివిన వారి యొక్క జాతక విషయముగా నిర్థారించబడును.

1. నాడీ గ్రంథం చదువునపుడు రీడరుకు సహకరించవలయును. చదువుచున్న విషయాన్ని అర్థం చేసుకొని అవును - కాదు అని చెప్పవలసి వున్నది. మీరు చెప్పే జవాబు ఆధారంగా రీడరు ముందుకు వెళ్ళే అవకాశం కలదు.
2. శాంతి పరిహారము తప్పనిసరిగా చేయాలి.
3. శాంతి కాండంలో వచ్చిన విధంగా పరిహారం చేసుకొని, దీక్షాకాండంలో తెల్పిన విధముగా రక్ష ధరించుట మంచిది. అవి అన్నియూ పూర్తి చేసినవారికి మంచి ఫలితములు కలుగును. ఇది నాడీ విధి.

**సోమవారం శెలవు**

**సంప్రదించ వేళలు : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు**